ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 668

ఉదయం 122380

Telephone: 4343



ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ఎండ్రిన్
మరియు DDT, BHC, Copper Fungicide, Endrin, Malathion రకపు స్ప్రేయింగ్ మందులు లభించును. స్టాకిస్టులు కావలెను.
సంప్రదించుడి:
RAM MOHAN ENTERPRISES
వీరభద్రపురం, రాజమండ్రి. | ఏలూరు రోడ్, విజయవాడ-2. | స్టాల్ నం. 11, భరత్ మైదాన్, హైద్రాబాద్

సంపుటి 8 :: సంచిక 19 | విజయవాడ, జులై 19, 1967 బుధవారం | 6 పేజీలు :: 12 పైసలు

మహారాష్ట్ర నిర్ణయంపట్ల ఆంధ్ర అసెంబ్లీలో సభ్యుల ఆందోళన

నూతన పరిణామంపై ముఖ్యమంత్రి ప్రకటనచేయాలని అభ్యర్థన

"నోటీసు వాపసివ్వండి, మనం త్వరపడరా" దని రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు

హైదరాబాద్ జులై 18 — నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవ దశ నిర్మాణం విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి "లీగల్ నోటీ"ను పంపాలన్న మహారాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం నేడు ఆంధ్ర ప్రదేశ్ శాసన సభలో ప్రస్తావనకు వచ్చింది.

ఇద్దరు ఇండిపెండెంటు సభ్యులు అగ్రహరంజులై, వెంటనే సమయం వార్తా పత్రికలలో ఈ విషయం వెలువడిన వారలను స్పీకర్ దృష్టికి తీసుకువచ్చి ప్రకటనచేయవలసిందిగా ముఖ్యమంత్రిని అడిగింపవలసి వచ్చిందన్నారు. ఇట్టి విజ్ఞప్తి చేసినప్పుడు సభలో ముఖ్యమంత్రి లేరు.

రెవిన్యూమంత్రి శ్రీ వి బి రాజు ప్రభుత్వ ప్రతినిధిగా మాట్లాడుతూ, రాష్ట్రాలమధ్య వివాదాలు ఏర్పడినప్పుడు మహారాష్ట్ర ప్రభుత్వం లీగల్ నోటీసును పంపగలదో అనుట అర్థం కావడం లేదన్నారు.

ఏమైనప్పటికీ, తమకు ఇంకా అట్టి నోటీసు అందలేదని చెబుతూ శ్రీ రాజు ఇలా ఉద్ఘాటించారు:

"ఆ నోటీసును రానివ్వండి మనము త్వరపడరాదు."

స్పీకరు: సభవారి ఆందోళనను నేను పూర్తిగా అర్థం చేసుకున్నాను. కాని రిమూ మంత్రి చెప్పినట్టుగా మనము త్వరపడకూడదు.

అంతకుముందు ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ సి. వి. కె రావు ఈ సమస్యను లేవనెత్తుతూ మహారాష్ట్ర ప్రభుత్వం చేసిన బెదిరింపులు ఇక్కడి యిద్దరు ప్రకటన చేయుటకు గుర్తుకు వచ్చిందన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండిపెండెంట్) ప్రవేశపెట్టిన ఇది తీవ్రమైన విషయమని, ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆ సమయంలో స్పీకరు శ్రీ వి.వి. సుబ్బారావు ఇలా చెప్పారు:—

"ఇరిగేషన్ బడ్జెటు డిమాండు సభలో చర్చకు రానున్నాయి. ఆ సందర్భంలో ఈ లీగల్ నోటీసు సమస్యపై ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేయగలరని భావిస్తున్నాను."

(యు ఎన్ ఐ)

పి. టి. ఐ ప్రతినిధి ఇంకా ఇలా వ్రాస్తున్నారు:

ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ సి. వి. కె రావు మాట్లాడుతూ, మహారాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం తీవ్రమైన విషయమని, ముఖ్యమంత్రి ఈ సమస్యపై ప్రకటన చేయాలని కోరారు.

శ్రీ వావిలాల ప్రసంగిస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం ఆంధ్ర ప్రజానీకానికి తీవ్రమైన ఆందోళన కలిగించిందన్నారు.

ఈ విషయమై ప్రభుత్వం ఎట్టి చర్యను గైకొనాలని సంకల్పించిందో సభ వారికి తెలపాలని ఆయన అర్థించారు.

ఆ సమయంలో ముఖ్యమంత్రి సభలో లేనందున రెవిన్యూమంత్రి శ్రీ వి. బి. రాజు బదులు చెబుతూ, మహారాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటి లేఖలయినా వచ్చినప్పుడు దాని గురించి సభ వారికి ప్రభుత్వం తెలియజేయగలదని హామీ ఇచ్చారు.

స్పీకర్ శ్రీ సుబ్బారెడ్డి తాను పరిస్థితి ఆందోళనను గుర్తించినట్టు పేర్కొంటూ, ఇరిగేషన్ డిమాండు నేడు చర్చకు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి ఈ సమస్యపై ప్రకటన చేయగలరన్న ఆకాంక్షను వెలిబుచ్చారు.



అడ్డుబండలు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తికాకుండా మైసూరు, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు అడ్డుతగులుతున్నారు

లోకంతీరు

"ఆ అమ్మాయి పని బాగానే చేస్తుంది సందేహం లేదు కాని, ఇతరుల పనిచెడుకోంది. అదే చిక్కు."

బస్సుల జాతీయకరణ

ప్రస్తుతానికి కొత్తగా ఏ జిల్లాకు విస్తరణ జరగబోదని ముఖ్యమంత్రి ప్రకటన

ఎక్కువదూరం రూట్లను మాత్రమే ఆర్. టి. సి. స్వాధీనం చేసికొనగలదని అసెంబ్లీలో వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 18—

పొడుగు దూరంగల రూట్లను మాత్రమే స్వాధీనం చేసికొనడానికి రోడు రవాణా సంస్థ సంకల్పించినందున, బస్సు రవాణా జాతీయకరణ పథకాన్ని కొత్తగా ఏ జిల్లాకు విస్తరింపజేయబోమని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

శ్రీ పి. వి. కె. రావు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ బస్సు జాతీయకరణ ఎక్కడ మొదలు పెట్టాలనే విషయాన్ని తూర్పుగోదావరి జిల్లాకు పరిమితంచేయడానికి కారణాలు లేవన్నారు. 160 కిలోమీటర్లు, అంతకంటే ఎక్కువ దూరంగల రూట్లను కార్పొరేషన్ స్వాధీనం చేసికొనగలదని ఆయన అన్నారు.

చిన్నరూట్ల సమస్య

శ్రీ జి. అప్పన్న, శ్రీ కె. కృష్ణమూర్తి, శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి అడిగిన మరొక ప్రశ్నకు ముఖ్యమంత్రి బదులు చెబుతూ, చిన్నరూట్లను ప్రయివేటు యజమానుల చేతిలో చేయడం కష్టమైనప్పుడు ప్రభుత్వం ఎదుర్కోవలసి వస్తుందని, వాటిని బహిరంగంగా వేలంవేసే తలంపు లేదని తెలిపారు.

శ్రీ టి. పి. రాజన్ ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, రోడ్డు రవాణా సంస్థ మొత్తం పెట్టుబడి 1420 లక్షలకు పైగా వున్నట్లు అంచనా వేస్తున్నారని, కార్పొరేషన్‌కు 1964-65 1965-66 సంవత్సరాలలో వరుసగా 8,38,607 రూపాయలు, 35 92 496 రూపాయల మేరకు లాభాలు వచ్చాయని, 1966-67 అకౌంట్లు ఇంకా సిద్ధం కాలేదని తెలిపారు.

ఎర్నాకుళం జిల్లాలో అదుపుతప్పిన పరిస్థితులలో మేనాశ్రయాన్ని స్థాపించే ప్రతిపాదన కలదని జులై 18 వ తేదీన కేరళ అసెంబ్లీలో రవాణా మంత్రి శ్రీ ఇంటింటిపాన తెలియజేశారు.

ప్రతిపక్ష భ్యూనికి ముఖ్యమంత్రి సవాల్

సభ్యుడు అసెంబ్లీకి నడిచివస్తే, మంత్రుల సెక్రటేరియట్‌కు సైకిల్ మీద రాగలరట

హైదరాబాద్ జులై 18— సభ్యుడు ప్రతిరోజు అసెంబ్లీకి నడిచివచ్చి ఉత్తమ ఆదర్శాన్ని నెలకొల్పే ఎక్కడో, సెక్రటేరియట్‌కు సైకిల్ మీద వస్తే ప్రతిపాదనను మంత్రులు పరిశీలించగలరని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో ఒక ప్రతిపక్ష సభ్యుని సవాల్ చేశారు.

మంత్రుల కార్ల గురించి అసెంబ్లీలో నేడు ఎక్కువ సమయంలో చర్చ రగిలినది చర్చకు ముఖ్యమంత్రి ముగిస్తూ భవిష్యత్తులో తాను గాని, తన మంత్రివర్గ సహచరులు గాని దిగుమతి చేయబడిన కార్లలో ప్రయాణించబోమని సభకు హామీ ఇచ్చారు. సెంట్రల్ బేడింగ్ కార్పొరేషన్ నుంచి కొనుగోలు చేసిన విదేశీ కార్ల నిర్వహణ చాలా సులభమని. పైగా అవి ఒకసారి వాడిన కార్లేనని తొలుత ముఖ్యమంత్రి వాదించారు.

మంత్రులు తమ ప్రయాణాలలో ఇండియాలో తయారైన తమకార్లను తామే నెలకొనవలసిన సందర్భములు వున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు. మన కార్లు అరుగుగా చెడిపోతుంటాయని కూడా ఆయన అన్నారు.

మంత్రులు ఎక్కువగా చేస్తున్న సమస్యపై సభ్యులు వలువురు ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. పొడుపు ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. చర్చల దృష్ట్యా మంత్రుల పర్యటనలు కూడా చాలవరకు పరిమితం చేయబడుతున్నవని ముఖ్యమంత్రి తెలిపారు.

నాగవిద్రోహుల చర్యల అణాచివేతకు సైనికుల తరలింపు

తమెంగ్‌లాంగ్ సబ్‌డివిజన్‌లో ఏరివేత కార్యక్రమం

ఇంఫాల్, జులై 18— ఇటీవల 42 మంది పోలీసులు మరణించిన సంఘటన జరిగిన ప్రాంతమైన తమెంగ్‌లాంగ్ సబ్‌డివిజన్‌లో తుకినాగ విద్రోహుల నాయకత్వాన్ని సైనికులు తీవ్రచర్యలు ప్రారంభించారు.

తమెంగ్‌లాంగ్ సబ్‌డివిజన్‌కు కూడా కాల్పుల విరమణ ఒప్పందం వర్తిస్తుంది. నదారహిల్స్ సబ్‌డివిజన్ ప్రాంతానికి కూడా సైనికులను తరలించడం జరిగినది. ఆ ప్రాంతంలో నాగవిద్రోహులు, మిజో విద్రోహులు శిబిరాలను నెలకొల్పినట్టు వార్తలు వచ్చినవి.

మహారాష్ట్రలో 120 ఉపాధ్యాయ శిక్షణ పేపర్ ప్యాక్టరీనిహరాకార పద్ధతిపై ప్రారంభించి నడపడానికి సంకల్పించినట్టు బొంబాయి వార్త.

"విదేశాంగ మంత్రి ఉన్నాడుగాని విదేశాంగ విధానమే లేదు"

లోకసభలో జరుగుతున్న చర్చలో నాథ్‌పాయ్ తీవ్రవిమర్శ

విదేశీయుల ప్రశంసలకు ఉద్దేశించిందికాక, మన ప్రయోజనాలను సాధించే విధానాన్ని చేపట్టాలని హితవు

న్యూఢిల్లీ, జులై 18—

విదేశీయుల ప్రశంసా పత్రాలను దృష్టిలో పెట్టుకున్న విదేశాంగ విధానం స్థానే దేశ ప్రయోజనాలను లక్ష్యంగా పెట్టుకున్న విదేశాంగ విధానాన్ని చేపట్టాలని ప్రభుత్వానికి పి ఎస్. పి. నాయకుడు శ్రీ నాథ్‌పాయ్ నేడు లోకసభలో విజ్ఞప్తిచేశారు

విదేశాంగ వ్యవహారాలపై నేడు చర్చ తిరిగి కొనసాగిన సందర్భంలో కాంగ్రెసు ప్రభుత్వం ప్రస్తుతం అనుసరించుతున్న విదేశాంగ విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ప్రసంగంలో ముందెన్నడూ లేనంతగా మనం ఏకాకుల మయ్యాయని పి ఎస్. పి. నాయకుడు అన్నారు. శాంతి, ధర్మాల పరిరక్షణలో మనం అనుసరిస్తున్న పాత్ర ప్రస్తుతం తటస్థ స్థాయికి దిగజారిందని ఆయన అన్నారు.

మనకు ఒక విదేశాంగ మంత్రి వున్నాడని పేరుతప్ప విదేశాంగ విధానం మాత్రంలేదని ఆయన అన్నారు. మనకు రాయబార కార్యాలయాలు వున్నాయి కాని చిన్నకోతగ్గ రాజకీయజ్ఞాన లేరని శ్రీ నాథ్‌పాయ్ అన్నారు.

మొత్తంమీద చూస్తే మన విదేశాంగ విధానం నిరుత్సాహ పరిస్థితిలోను దుర్బలమైన స్థాయిలోను వున్నదని ఆయన అన్నారు. ఈ పరిస్థితికి ప్రస్తుతం మన విదేశాంగ మంత్రి శ్రీ చాగ్లా బాధ్యుడని తాను ఆరోపించడం లేదని పి.ఎస్.పి. నాయకుడు నాయకుడు అన్నారు. ఆయనది దేశభక్తిగల హృదయమే కాని ఎక్కడో తయారైన విధానాన్ని దురదృష్ట వశాత్తు ఆయన బలి అయ్యారని శ్రీ నాథ్‌పాయ్ అన్నారు.

అణ్వాయుధ వ్యాప్తి నిషేధం ఒప్పందం

ప్రస్తుతం చర్చింబడుతున్న అణ్వాయుధ నిషేధపు ఒప్పందం ప్రపంచాన్ని అగ్రరాజ్యాలు, వాటి ఉపగ్రహ దేశాలను విభజించే ఒక ఒప్పందంగా శ్రీ నాథ్‌పాయ్ అభివర్ణించారు ఈ ఒప్పందం ఒక నూతన వలస విధానపు ప్రకటన పత్రమని ఆయన అభివర్ణించారు.

అణ్వాయుధాలు లేని దేశాలకు అణ్వాయుధ రక్షణ కల్పించాలని ప్రధాని చేసిన ప్రకటన ఇండియా నేడు ప్రపంచంలో అవమానం పాలైందని పి. ఎస్. పి. నాయకుడు అన్నారు మాస్కోలో మనం సోవియట్ యూనియన్ సమర్థకులం. వాషింగ్టన్ వెళ్ళి మనం ఇంకొకటి చెబుతాము దీనిని అధిక విధాన విదుచ్చుక్తి తమ రాష్ట్రం అత్యంత బాధపడుతుని పిలుచుకుంటామని శ్రీ నాథ్ పాయ్ అన్నారు.

మన విదేశాంగ విధానంలో నాలుగు లోపాలు ఉన్నట్టు ఆయన చెప్పారు. 1) దూరదృష్టి లేకపోవడం. 2) వర్తమానపు లకు అవకాశం లేకపోవడం. 3) పార్టీలో మాధికారానికి సంబంధించిన ప్రాథమిక సూత్రాలపట్ల అవగాహన లేకపోవడం (4) తర్కరహితమైన వైఖరి.

దూర దృష్టిలో సువ్యవస్థితమైన చర్యల స్థానాన్ని కొన్ని సిద్ధాంతాలు ఆక్రమించడం జరిగిందని ఆయన అన్నారు. వైదేశిక విధి అనే పవిత్ర గోమాత (అధిక విధానం)ను ఎవరు ముట్టుకోరాదనేతత్వం ప్రభుత్వంలో దాగి ప్రబలిందని ఆయన అన్నారు. ఎవరైనా దానికి వ్యతిరేకంగా విమర్శ చేయడానికి సాహసించితే వారిపై తప్పుడు ప్రచారం లేదనేయడం ఇటీవల పర్షియా అనియా సంక్షోభంలో జరిగినట్టు ప్రభుత్వం కర్తవ్యంగా పెట్టుకున్నదని ఆయన అన్నారు.

అమెరికాలో ఈవిధంగా ఎప్పుడూ జరగదని పెన్సిల్ పురీబ్రైవే ప్రభుత్వ విధానాలను ఎంత విమర్శించినప్పటికి ఆయనను దేశద్రోహి అనేవారు ఎవరు అనలేరని శ్రీ నాథ్‌పాయ్ అన్నారు.

ప్రధానమంత్రికి మాటిగా ఒక విజ్ఞప్తి చేస్తూ "మీతో ఏకీభవించనివారు కూడా దేశ ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకున్న వారే అనే విషయం గుర్తించడానికి మిమ్మలను మీరు ప్రోత్సహించుకోవాలని" శ్రీ నాథ్‌పాయ్ అన్నప్పుడు ప్రతిపక్ష సభ్యులు హర్షధ్వనులు ప్రకటించారు.

మధ్యప్రదేశ్ విధానసభలో జులై 17వ తేదీన వి ద్యుత్ కిరణాల సహాయం మంత్రి శ్రీ నందా దేసింగ్ మాట్లాడుతూ తమ రాష్ట్రం అత్యంత బాధపడుతుంటే ప్రయోజనాన్ని పొందగలదని ఆశించినట్టు భోపాల్ వార్త

ఆహార ధాన్యాలపై సబ్సిడీ రద్దుచేయరాదని కేంద్రం నిర్ణయం

— లోకసభలో మంత్రి షిండే వెల్లడి

న్యూఢిల్లీ జులై 18 — ఆహారధాన్యాలపై సబ్సిడీని రద్దు చేయడం ప్రస్తుతం ఆచరణ సాధ్యంకాదని ప్రభుత్వం నిర్ణయించినట్టు కేంద్ర ఆహార శాఖ నేడు మంత్రి శ్రీ ఏ. పి షిండే నేడు లోకసభలో వెల్లడి జేశారు.

శ్రీ పి వెంకట సుబ్బయ్య అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఎరువులపై సబ్సిడీని రద్దు యాలని, ఆహార ధాన్యాలపై సబ్సిడీని రద్దుచేయరాదని దీర్ఘకాలం ఎదురైన పిదప ప్రభుత్వం నిర్ణయించినదని మంత్రి శ్రీ షిండే తెలిపారు.

ఇటీవల జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో ఆహార ధాన్యాలపై సబ్సిడీని రద్దు చేయాలని కొందరు సూచించడం జరిగినదని, కాని అది ఆచరణ యోగ్యమైనది కాదని ప్రభుత్వం నిర్ణయించినదని ఆయన తెలియజేశారు.

ప్రస్తుత సంవత్సరానికి ఆహార ధాన్యాలకు సబ్సిడీ రు. 113 కోట్లుగా అంచనా వేయబడినదని శ్రీ కె. ఎల్. గుప్తా, మంత్రి తెలిపారు

గత సంవత్సరం రు. 113 కోట్ల మేరకు సబ్సిడీ ఇవ్వబడినది. రేషనింగ్ అమలులో వున్న ప్రాంతాలలో 21 కోటమంది ప్రజలు ఈ సబ్సిడీ నుంచి ప్రయోజనాలు పొందుతున్నట్టు శ్రీ షిండే పేర్కొన్నారు.

షిరోక ప్రశ్నకు శ్రీ షిండే సమాధానమిస్తూ ఆహారధాన్యాలను ప్రొక్యూర్ చేయడానికి రాష్ట్రప్రభుత్వాలకు తగినన్ని అధికారాలు కలవని సూచించినందుకు ఆహార ధాన్యాలను సేకరించడానికి తగిన చర్యలు అవి గైకొనాలని కేంద్రప్రభుత్వం అధికారిస్తున్నదని అన్నారు.

సోవియట్ యుద్ధనౌక రాక

కియో జులై 18— పోర్టు సయ్యద్ దీవు నేడు మరొక సోవియట్ యుద్ధనౌక చేరింది. పోర్టు సయ్యద్, ఎలిగా ప్రదేశాలు సందర్శించడానికి ప్రస్తుతం వచ్చిన 12 యుద్ధ నౌకలలో చేరినది ఈ నౌక నేడు కొత్త సంవత్సరానికి వచ్చినదని అధికారులు ప్రకటన "అతి అధికం" నేడు వెల్లడించింది.

సోవియెట్, అల్జీరియా, ఇరాక్ నాయకుల చర్చలు

మాస్కో జులై 18 — వియత్నామీయుద్ధంలో అక్రమించుకొన్న వారాలు నుంచి ఇజ్రాయిల్‌ను వైదొలగించడానికి కొనుగైకొనుటకు చర్చలను గురించి చర్చించడానికి సోవియట్, అల్జీరియా, ఇరాక్ నాయకులు నేడు అంగీకరించారు.

సోవియెట్ ప్రధాని అలెగ్జీ కొసిగిన్, రక్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు లియోనిడ్ బ్రెజ్నేవ్, అల్జీరియా అధ్యక్షుడు హువారీ బౌమెడిన్, ఇరాక్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహ్మాన్ ఆరీఫ్‌లు ఈ చర్చలలో పాల్గొంటున్నట్టు తెలుస్తున్నది.

అమెరికా సర్వేయర్ - 4

వైఫల్యానికి కారణాలు

వాషింగ్టన్ కాలిఫోర్నియా, జులై 18— విస్తృత కార్యక్రమం ప్రకారం మొన్న రాత్రి చంద్రోపరితలం మీద దిగడానికి ముందుగా కొద్దికాలం ప్రతిపాదన ప్రయోగం విజయవంతంగా జరిగినట్టు అమెరికా లోపలి శాస్త్రజ్ఞులు తెలియజేశారు.

రేడియో సంకేతాలు పోయిన కారణంగా చంద్రోపరితలం మీద దిగే ముందు భూమిపై నుండి రేడియో సందేశాలను సర్వేయర్-4 లోపలి నౌక కోల్పోయి వుండవచ్చునని అమెరికా తెలిపినదట.

ఇండోనేషియాలో మొదటి సింగపూరు హైకమిషనర్

న్యూఢిల్లీ జులై 18— ఇండోనేషియాలో సింగపూరు తొలి హైకమిషనరుగా నియమితులైన శ్రీ వాటిసి దేవకి నన్న రాష్ట్రపతి ఢిల్లీలో ప్రెసిడెంటు ఆఫ్ ఇండోనేషియా ఎదుట తమ అధికార పత్రాలను సమర్పించారు.

నాగవిద్రోహుల సైన్యంతో ముసలం

రెండు వర్గాలమధ్య అంతర్యుద్ధ పరిస్థితి కూడా ఏర్పడినట్టు వార్త

ఇంఫాల్, జులై 18 —

ప్రస్తుత రహస్య నాగ విద్రోహుల నాయకత్వం రెండేళ్ళక్రితం "హోమ్ మంత్రిగా వున్న కయిబోను ఉద్వాసన జరిపినదని. అయితే నాగ విద్రోహులలో నాల్గింట మూడువంతులు మంది కయిబోపక్షాన వున్నారని అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది.

రహస్య నాగవిద్రోహ సైనికుల సంఖ్య అయిదువేల నుంచి పదివేల వరకు వుండవచ్చునని అంచనా. అయితే కనీసం రెండు వేలమంది సమర్థులైన సైనికులుండవచ్చు వారిలో హెచ్చుభాగం పిమాకెగను చెందినవారు.

కయిబోపిమా లెగకు చెందినవారు.

రహస్య నాగవిద్రోహుల మధ్య అంతర్యుద్ధ ప్రమాదం ఈ సెలవుదినంలో వచ్చినదని. బలవంతంగా పదవీచ్యుతుడైన రాష్ట్ర ప్రభుత్వ సహాయమంత్రి కయిబో ప్రస్తుత ఉమాంగ్ ఇన్.చిన్‌మోపు అంగీకారం కోరాలని తెలుస్తున్నది.

తమ పక్షంలో శాంతిసాధనకోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నదని, అందుచేత రాష్ట్రపతి కయిబో వ్యతిరేకంగా తమ వర్గాన్ని బలపరచాలని అంగామి వాదించారట.



1967 జులై 19 బుధవారం
శ్రీ పరంగనామ సంవత్సర
ఆషాఢ శుద్ధ త్రయోదశి
త్రయోదశి: రా॥ 9.24 జ్యేష్ఠ: ఉ॥ 6.33
వర్జ్యం: రా॥ 4.27 నుంచి

1967 జులై 20 గురువారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
ఆషాఢ శుద్ధ చతుర్దశి
చతుర్దశి: రా॥ 8.15 మూల: ఉ॥ 6.01
శేష వర్జ్యం: ఉ॥ 6.01 వరకు
తిరిగి రా॥ 8.22 నుంచి 5.07 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

బెదిరింపులు, బూకరింపులు

సరిహద్దుల విషయంలో మహారాష్ట్ర, మైసూరులు ఎంతగా కొట్టాడుకుంటూ వుంటే మాత్రమేమి? కృష్ణా గోదావరి జలాల సమస్య వచ్చేసరికి అవి కలిసికట్టుగానే ఆంధ్రప్రదేశ్ గొంతును నులమడానికి ప్రయత్నిస్తున్నాయి!

నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవదశ నిర్మాణ కార్యక్రమం కొనసాగించరాదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మహారాష్ట్ర "లీగల్ నోటీసు"ను జారీచేయబోతున్నదట. 1960 నాటి మేరకు మించి కృష్ణ నీటిని ఆంధ్రప్రదేశ్ వినియోగించడం నడం తనకు ఎంతమాత్రం సమ్మతికరం కాదట. కృష్ణనీటి విషయంలోనే కాకుండా, గోదావరీజలాల విషయమై కూడా తన సమ్మతి లేకుండా ఆంధ్రప్రదేశ్ ఏ చర్య తీసుకున్నా అది తనకు దుస్సహం కాగలదట. తన విర్దేశాలకు భిన్నంగా వెళ్లిన పక్షంలో దాని పర్యవసానాలకు ఆంధ్రప్రదేశ్ పూర్తిగా బాధ్యత వహించవలసివుంటుందట.

మహారాష్ట్రితోపాటు మైసూరు కూడా "లీగల్ నోటీసు" బెదిరింపుకు దిగింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు రెండవదశ నిర్మాణ కార్యక్రమాన్ని తాము వ్యతిరేస్తున్నటు కేంద్రప్రభుత్వానికి శ్రీ నిజలింగప్ప ఈ మధ్యనే గట్టిగా ఒక జాబు వ్రాశారట కూడా.

ఈ కృష్ణా గోదావరీ జలాల వివాదం ఈ నాటిది కాదు. క్రితం శతాబ్దిలోనే దీనికి అంకురార్పణ జరిగినట్టు చెప్పవచ్చు. అయితే, ఇది పెరిగి పెద్దదికావడం గత రెండు దశాబ్దాలలోనే.

ఇదివరలో పెక్కుసార్లు ఈ వివాదాన్ని గురించి మేము చర్చించివున్నందున ఈ నాడు కొత్తగా దీని పుట్టుపూర్వోత్తరాలలోకి వెళ్ళ నక్కరలేదు. సిపమెత్తిన ధోరణిలో మహారాష్ట్ర, మైసూరులు ఇప్పుడు ప్రవర్తిందడానికి తక్షిణ కారణాన్నిగురించి మాత్రమే ఇక్కడ చర్చించడం సరిపోతుంది.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం ఏనాటికి పూర్తికాగలదో స్పష్టంగా తెలియనిస్థితిలో ఆంధ్రప్రదేశ్ నెడున్నది. ఆహార సమస్యా పరిష్కారాన్ని దృష్టిలో పెటుకుని, కేంద్రప్రభుత్వం మరి కొంత ఋణసహాయాన్ని అందజేస్తుందా అని దానిపై ఆంధ్రప్రదేశ్ పెట్టుకున్న ఆశను మొన్న శ్రీ మురార్జీదేశాయ్ అడియాసపరిచి వెళ్ళారు. అయినప్పుడు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు రేపో, మాపో పూర్తికాబోతున్నటు మహారాష్ట్ర, మైసూరులకు ఈ విరిగంగిరు దేనికో?

ఏరు పూరిగా వచ్చినప్పుడు ఆనకట్టపైగా-అది ఎంత యెత్తున్నదైనా-ఎంతో కొంత నీరు పొరలిపోయి, సముద్రంలో కలుస్తుంది. ఇట్టి నీటిని నాగార్జునసాగర్‌లో నిల్వచేయడంకోసం ఆనకట్టకు (విజయవాడవద్ద పాత ఆనకట్టకు ఇప్పుడున్న పద్ధతిలో) తలుపులను బిగించాలని ఆంధ్రప్రభుత్వం తీర్మానించుకున్నది. ఈ పని చేయడంవల్ల నది ఎగువభాగంలో వున్నవారికి రాగల నష్టం ఏమీలేదు. ఎవరికీ దక్కకుండా సముద్రంలోకిపోయే నీటిని పంటలు పండించడానికి నిల్వచేయడం మాత్రమే జరుగుతుంది. అయినా, తమవల్ల ఏదో ఘోరాచారం తలపెట్టినట్టు మహారాష్ట్ర, మైసూరులు కొట్టాడ్రేకంతో చిందులు తొక్కుతున్నాయి.

ఈ రెండు రాష్ట్రాలు "ఏవేవో" చర్యలు తీసుకొనడానికి నిర్ణయిస్తే, అందుకు ఆంధ్రప్రదేశ్ వెనుకాడరాదు. నిజానికి అదే ఇట్టి చర్యలను తీసుకొనివుండవలసింది! కృష్ణా జలాల విషయమై 1951లో జరిగిన ఒడంబడికకు తన ప్రతినిధులు సమ్మతి తెలిపినా దాన్ని, ధ్రువీకరణ వద్దకు వచ్చేసరికి మైసూరు లేనిపోని పేచీకి దిగింది. ఆనాడు హైదరాబాద్ తన వాటాలో నూటికి రెండువంతులు, మద్రాసు మరి రెండు వంతులు తగ్గించుకుని, మొత్తం ఆ నాల్గువంతులను మహారాష్ట్రికు కట్టబెట్టాలని కేంద్ర పభుత్వంలోని నాటి ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎన్. వి. గాడ్గిల్ సూచించగా, అందుకు ఆ రెండు ప్రభుత్వాలు సమ్మతించాయి. ఈవిధంగా తనకోర్కె సిద్ధించినా, 1960 నాటికి మహారాష్ట్రి పేచీలుచుదిగడమేకాక, 195 నాటి ఒడంబడిక లేనేలేదని బుకాయించడానికి ఈనాడు ప్రయత్నిస్తున్నది!

ఇంతే కాదు. ఈ వివాదాన్ని ఏదో ఒక విధంగా త్రుంచివేయాలని (గుల్షాతీ కమిషన్ నివేదిక ప్రాతిపదికపై) 1963 మార్చిలో కేంద్రప్రభుత్వంలో నాటి ఇరిగేషన్ మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ఆంధ్రప్రదేశ్ వాటాను తగ్గిస్తూ, మహారాష్ట్రి, మైసూరుల వాటాలను పెంచుతూ ఒక ప్రకటన చేయగా, అది కూడా తమకు సమ్మతికరం కాదని ఆ రెండు రాష్ట్రాలు మొండి పట్టుదలకు పోటన్నాయి.

అయినప్పుడు ఈ వివాదాన్ని అంతు లేకుండా కొనసాగనివ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమైనా ఎందుకు సమ్మతించాలి? తాము గట్టిగా నొక్కితే, ఆంధ్ర ప్రభుత్వం లొంగక పోతుందా అనే భ్రమను మహారాష్ట్రి, మైసూరులలో ఎందుకు మిగల్చాలి?

పైగా, అడ్డగోలుగా వ్యవహరించి, మహారాష్ట్రి ప్రభుత్వం తన కోయినా అనకట్టను 3॥ అడుగుల యెత్తునుంచి 115 అడుగులకు పెంచింది. ఈ కోయినా హైడో - ఎలక్ట్రిక్ ప్రాజెక్టుకోసం అదివాడుతున్నసీరుకృష్ణలోకివచ్చి పడకుండా అరేబియా సముద్రంపాలు కావడం లేదా? ఆహారోత్పత్తికి కావలసిన కృష్ణా జలాలను ఈ విధంగా సముద్రంపాలు చేయడం భావ్యంకాదని చెప్పిన తర్వాతనే కాదా పంటలు పండించడం కోసమే తమకు ఎక్కువ నీరు కావాలన్న కొత్తపాటను మహారాష్ట్రి పాడడం మొదలుపెట్టింది?

నదీజలాల వినియోగం విషయమై కొన్ని అంతర్జాతీయ సూత్రాలున్నాయి; సంప్రదాయాలున్నాయి. వాటిప్రకారం ఆహారోత్పత్తికి అధిక ప్రాధాన్యమివ్వాలి? నది ఎగువలో వున్నవారు దిగువనున్నవారిని అక్రమంగా కష్టనష్టాలపాల్జేయరాదు. ఏ ప్రాంతంలో కురిసిన వాన ఏపాటిగా నదిలోకి వచ్చి చేరుతున్నదో దృష్టిలో పెటుకోవాలి. ఈ సూత్రాలను, ఈ సంప్రదాయాలను కృష్ణా గోదావరీజలాల విభజన విషయంలో పాటించవలసిందిగా మనం పట్టుపట్టవలసిన సమయం రాలేదా?

"తగు జవాబు మీ వద్దనుంచి రాకపోతే, ఈ వ్యవహారాన్ని మా లాయర్లకు అప్పగించవలసి వుంటుంది" అనే ధోరణిలో మహారాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ ఎస్. బి. చవాన్ మొన్న తమ లెజిస్లేటివ్ అసెంబ్లీలో ప్రకటన చేసినట్టు అనుకోవలసి వస్తున్నది! లేకపోతే, ఆయన 1956 నాటి చట్టం ప్రసక్తిని తీసుకువచ్చేవారే! రాష్ట్రాలమధ్య నదీజలాల వినియోగం విషయమై వివాదాల పరిష్కారానికే ఆ చటాన్ని ప్రత్యేకంగా చేశారు. దానిప్రకారం దర లద్వారా, రాయబారాలద్వారా రాష్ట్రాల మధ్య నదీజలాల విభజనసమస్య, ఈ విధమైన అన్య సమస్యలు పరిష్కారం కానప్పుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని ఒక ట్రిబ్యునల్‌ను నియమించవలసిందిగా భారత ప్రభుత్వం కోరాలి. ఈ విషయం తెలియకనో, గుర్తులేకనో "లీగల్ నోటీసు" అనే బెదిరింపును మహారాష్ట్ర మంత్రి చేసివుండాలి!

ఏమైనా, మొండికెత్తుతున్నవారిని ఒక దారికి తీసుకురావడానికి అంతకంటె మొండిగా వ్యవహరించడం తప్ప మరి సాధనం లేదు. మన మంచితనాన్ని చేతకానితనంగా మన ఇరుగు, పొరుగు రాష్ట్రాలు ఈ విషయంలోనే కాదు, మరి పెక్కింటిలో కూడా భావిస్తున్నాయి. కరకుగా మెలగడం మనకైనా చేతకాని విద్య కాదని మనం నిరూపించవలసిన తరుణం వచ్చింది. 1956 నాటి చట్టంకింద ట్రిబ్యునల్ నియామకం కోసం ఇప్పుడు మనం కోరాలి. ఈ లోగా హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం ప్రకటన ప్రకారం మన వాటాకు వచ్చిన నీరును ఎవరు ఏ అభ్యంతరాలను చెప్పినా, మనం పూర్తిగా వినియోగించుకోవాలి.

అస్సాం పెట్రోల్‌పై, బెంగాల్ జనులపై చైనా కన్ను

నక్సల్‌బారీలోను, కలకత్తాలోను పరిస్థితి తీవ్రతకు అనుకూలంగా మారుతున్నట్టు కనిపిస్తున్నది. మొదట అనుకున్నదానికి విరుద్ధంగా, శ్రీ అజయ ముఖర్జీ ఈ విషయంలో చాలా ధైర్యంగా వ్యవహరిస్తున్నారు. అతివాద కమ్యూనిస్టుల గుప్పిటినుంచి ఆయన పడివడుతున్నారు. నేడు ఆయన కేంద్రం చేస్తున్న పెక్కు సూచనలను అమలుపరచకపోవడం, పట్టుదలతో పాలనను, రాష్ట్రాంగాన్ని పరిపాలించడంలో ఆయన కేంద్రంతో సహకరించడానికి కాయికస్థులా కృషిచేస్తున్నారు. ఆయనలోని గాంధేయవాదం పిల్చారిస్తున్నట్లు కనిపిస్తున్నది.

కాంగ్రెసులో ప్రవేశించిన పిదుగులను ఆయన ఇప్పటికీ ప్రతిఘటిస్తున్నారు. అయినా, అతివాద కమ్యూనిస్టుల నాటకాన్ని ఆయన గ్రహించారు. ఇండియా శత్రువులకు వుపయోగపడే ఏపనీ చేయరాదని ఆయన ఆదుర్దా పడుతున్నారు.

శ్రీ ముఖర్జీ ఈ మధ్య ఢిల్లీకి చేసిన రెండు యాత్రలు, ఇందిర, చవాన్‌లతో ఆయన సమావేశాలు ఈ మాటను తీసుకు వచ్చాయి. ఆయన మనస్సులోని భయ సందేహాలు తొలగించబడ్డాయి. కేంద్రం తమపట్ల న్యాయంగానే వర్తించగలదన్న నమ్మకం కుదిరింది. శ్రీ ముఖర్జీ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి గాని, పశ్చిమ బెంగాల్ పరిపాలనను స్వాధీనం చేసుకోడానికి గాని కేంద్రం ఎలాంటి ప్రయత్నం చేయబోలేదు'

శ్రీ అతుల్యఘోష్ ఇప్పటికీ కాంగ్రెసు బ్లాక్ మార్కెట్‌లో నిమగ్నమవుట నిజం. అవకాశం లభిస్తే, ముఖర్జీ అంతుతేల్చాలని ఆయన ఎదురు చూస్తున్నమాట నిజం, అయితే, కేంద్రం ఆయన మాట వినడంలేదు. ఈ విషయంలో స్వతంత్రంగానే అది వ్యవహరిస్తున్నది. పరిపాలనాదక్షుడుగా పేరెన్నికగన్న శ్రీ భర్యపీర్ పశ్చిమ బెంగాల్ గవర్నరుగా నియమింపబడ్డమాట నిజం. అయితే, పశ్చిమ బెంగాల్ పాలనను కేంద్రం స్వాధీనం చేసుకోవాలన్న పుద్దేశంతో ఆయనను గవర్నర్‌గా నియమించలేదనడం మాత్రం సత్యం.

కేంద్రప్రభుత్వానికి పశ్చిమబెంగాల్‌లోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం పట్ల సహకారంగానే ప్రేమ లేదు. అయితే ఈ సమయంలో తాను తొక్కిసలాటకు కల్పించుకుంటే ఏమీ లాభం లేకపోగా చాలా నష్టం వుంటుందని అది గ్రహించింది. కేంద్రం తొక్కిసలాటకు కల్పించుకుంటే, అది అతివాద కమ్యూనిస్టులకు ఎంతో వుపయోగం. అప్పుడు ప్రజలలో వున్న కాంగ్రెసు వ్యతిరేకతను కమ్యూనిస్టులు మరింతగా వుపయోగించుకుంటారు.

ఇప్పటి బెంగాల్‌మంత్రివర్గాన్ని రద్దుచేసి రాష్ట్రపతి పాలన విధించినా, అది ఎప్పటికో ఒకప్పటికి ముగిసి, కొత్త ఎన్నికలు రాక తప్పదు తమ బర్తరఫ్‌ను పురస్కరించుకుని కమ్యూనిస్టులుదాన్ని ప్రచారం చేసి ఆ ఎన్నికలలో ఇప్పటికంటె పెద్ద సంఖ్యలో సహజంగా తమకు తాము మంత్రివర్గాన్ని నిర్మించగల సంఖ్యలో స్థానాలు సంపాదించవచ్చు. శ్రీ భర్యపీర్ జహాజా ఈ దోరణిలోనే ఆలోచిస్తూ వుండవచ్చు. కేంద్రం తొక్కిసలాట కల్పించుకొనగా దేని మొన్న ఢిల్లీ వచ్చినప్పుడు ఆయన గట్టిగా చెప్పారు.

ముఖర్జీ పరిస్థితి

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి స్వతంత్రంగా వ్యవహరించలేరు. మిత్రమ మంత్రి వర్గ పరిధిలోనే ఆయన వ్యవహరించాలి. మంత్రి వర్గంలో కమ్యూనిస్టులకు మెజారిటీ వల్ల ఆయన అడుగుకు గునా రాజీ పడక తప్పదు. నక్సల్ బారీ ప్రాంతానికి కొందరు గాయుధ పోలీసులను పంపడంలో ఇటీవల ఆయన పరిణతి కృతజ్ఞతనాడు. అయితే, అపోలీసు దళం కలకత్తా వెళ్ళక పూర్వమే వారిపై నిర్బంధాలను విధించడంలో కమ్యూనిస్టు మంత్రులు కృతకృత్యులైనారు. అలాగే నక్సల్‌బారీ ప్రాంతంలో పిల్లింబులు ధరించి తిరగడంపై (వాటిని కలిగి వుండడంపై కాదు) కేంద్రం నిర్బంధాజ్ఞలు విధించడానికి శ్రీ ముఖర్జీ ముఖ్యమంత్రిగాను, హోమ్ మంత్రిగాను తన అనుమతి ఇచ్చారు. అయితే కేంద్రం ఉత్తరువును అమలు పరచకుండా శ్రీ ముఖర్జీకాని నిరోధించడంలో కమ్యూనిస్టులు కృతకృత్యులు కాగలిగారు.

శ్రీ ముఖర్జీ చెబుతి ఇటు ఆయన మంత్రి వర్గంలోని కమ్యూనిస్టేతర మంత్రులను అటు నక్సల్

శ్రీ

ఇంద్రజిత్

బారీలోని ప్రజాస్వామిక శక్తులకు సంతృప్తి కలిగించింది. అతివాద కమ్యూనిస్టుల కపటనాటకాన్ని మంత్రివర్గంలోని పి. ఎస్. పి, ఎస్. ఎస్.పి. గూర్ఖాలీగ్ మంత్రులు తెలుసుకోగలిగారు. అతివాదులు ప్రజాస్వామ్యం పేరిట ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయకుండా వారిప్పుడు ముఖ్యమంత్రి దర్శనలను గట్టిగా సమర్థిస్తున్నారు. అలానే నక్సల్‌బారీలో ఈ కమ్యూనిస్టేతర పార్టీలన్నీకలిసి, కమ్యూనిస్టు ప్రేరిత చైనా ఉద్యమాన్ని ప్రతిఘటిస్తున్నాయి. ఇప్పటికే అక్కడ కమ్యూనిస్టు వలంటీర్లకు, కమ్యూనిస్టేతర వలంటీర్లకు మధ్య సంఘర్షణలు జరిగాయి. ఒక సందర్భంలో కమ్యూనిస్టు వలంటీర్లు బాగా దెబ్బతిన్నారు. వారి నాయకు లిద్దరు మరణించారు కూడా.

అజయ్‌ముఖర్జీ, అతుల్యఘోష్

కాని, ప్రజాస్వామ్యంపట్ల విశ్వాసం వున్న పార్టీలు కమ్యూనిస్టులలో చేతులు కలిపి ప్రభుత్వంలో చేరటం, వారు అధికారంలో వుండడానికి తోడ్పడడం దేనికి? దురదృష్టవశాత్తు, వారిలో తెగతెంపులు చేసుకోలేని స్థితిలో కమ్యూనిస్టేతరులు వున్నారు. తమకుతాముగా ప్రభుత్వాన్ని నిర్మించే స్థితిలో వారు లేరు. కమ్యూనిస్టులతో తెగతెంపులు చేసుకుంటే, ప్రభుత్వం పడిపోతుంది. తిరిగి మధ్యంతర పు ఎన్నికలు వస్తాయి. ఇది కమ్యూనిస్టులకే వుపయోగకరం కాగలదు. కాంగ్రెసులోద్వారాలతో పి.ఎస్.పి., ఎస్. ఎస్.పి, గూర్ఖాలీగ్‌లతో కలిసిబంగ్లాకాంగ్రెసుమంత్రి వర్గాన్ని నిర్మించగలదు. అయితే, కాంగ్రెసుపార్టీతో శ్రీ అతుల్య ఘోష్‌కుగాని, ఆయన అనుయాయులుగాని సంబంధం వున్నంతవరకు తాను కాంగ్రెసుతో పరిధమైన సంబంధం పెట్టుకోనని శ్రీ అజయ్ ముఖర్జీ స్పష్టం చేశారు.

ఏమైనా, నక్సల్‌బారి సంఘటనలు సకాలంలో మనకు హెచ్చరిక చేశాయి. ఈ సంఘటనలు ఢిల్లీని నుప్తి నుంచి మేల్కొల్పాయి మన దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని చైనా వేస్తున్న ఎత్తుగడలను ఢిల్లీ ఇప్పుడు అర్థం చేసుకున్నది.

ప్రపంచంపై పెత్తనం చెలాయించాలని చూస్తున్న పీకింగ్‌కు అస్సాంలోని పెట్రోలు గను లపైన, బెంగాల్‌లోని వరి, జనుంచేలపైన కన్ను పడింది. అది బంగాళాఖాతం ద్వారా హిందూ మహాసముద్రంలోకి దారిని సంపాదించాలని కోరుతున్నదని చాలాకాలంగా మనకు తెలుసు. అయితే, 1962 లో చైనా ఆకస్మికంగా యుద్ధ విరమణ చేసే సరికి దాని ఉద్దేశమేమిటో ఎవరికీ తెలియలేదు.

1962 లో చైనా ఎందుకు ఆకస్మికంగా తన సంహరించుకున్నదో ఇప్పుడు తెలుస్తున్నది. ఇండియాలోని తన ఏజంటు-వీరినే పీకింగ్ భక్తులంటారు - అనుకూల్యం కోసమే అప్పట్లో చైనా యుద్ధ విరమణ చేసింది. వారు ముందుగా పశ్చిమ బెంగాల్‌ను కబళించడానికి పీకింగ్ ప్రోత్సాహమిస్తున్నది.

ఇప్పుడు చైనా దేశ్ని పరిస్థితులకు వదలిపెట్ట దలచలేదు. మన దేశంలోని పరిణామాలను అది జాగ్రత్తగా కనిపెడుతున్నది. ఢిల్లీలో తన దౌత్య కార్యాలయం ద్వారా అతివాద కమ్యూనిస్టులకు అది మార్గం చూపుతున్నది కూడా. ఎక్కడో మారుమూలవున్న తెలంగాణా ప్రాంతంలో 1948 లో జరిపిన తిరుగుబాటు అనుభవం దృష్ట్యా నక్సల్ బారీని ఈ సారి అతివాద కమ్యూనిస్టులు ఎంచుకున్నారు. 1948 లో తెలంగాణా తిరుగుబాటును సర్దార్ పటేల్ పిరాణ్యంగా అణచివేశారు. సాయుధులైన కమ్యూనిస్టు కనిపిస్తే చాలు, అయిన కాల్చమని ఉత్తరవు చేశారు.

చైనా రాయబారి జోక్యం?

నక్సల్‌బారీకి ఒక ప్రక్క నేపాలీతోను, మరొక ప్రక్క తూర్పు పాకిస్తాన్‌తోను సరిహద్దు వుంది. అస్సాంకు, ఇండియాకు ఇది "లింక్" తమాషా ఏమంటే నక్సల్‌బారీని ఆనుకుని వున్న నేపాల్ సరిహద్దులో కూడా పీకింగ్ భక్తులైన కమ్యూనిస్టుల ప్రాబల్యం వుంది. ఈ నేపాలీ కమ్యూనిస్టులకు కూడా తమ దేశంలోని చైనీస్ రాయబార కార్యాలయంతో సన్నిహిత సంబంధం వుంది. నక్సల్‌బారీలో వున్న అతివాద కమ్యూనిస్టులు తమకు బాణాలు, అంబులు కావాలని కోరగా, ఈ సందర్భంలో నేపాల్‌లోని చైనా రాయబారి ఆ సరిహద్దులకు వెళ్ళాడని ధ్రువపడని వార్తలు తెలియజేస్తున్నాయి.

అప్పట్లో హోమ్ మంత్రిగా వున్న శ్రీ నందా వలనని వాదించినా, అతివాద కమ్యూనిస్టుల పిరుదు జారింది. అప్పటినుంచి వారు తమ కాలాన్ని వ్యర్థపరచకుండా వుండలేదు. అతివాద కమ్యూనిస్టులు నక్సల్‌బారీలో మారణాయుధాలను వుపయోగించి గుండెకడిపేస్తారు. కాని, వారు అత్యంతంగా "సాంకేతిక సాధన సామగ్రి"ని నిర్మించుకుంటున్నారు.

ఏమైనా, నక్సల్‌బారీనుంచి కేరళవరకు వున్న అతివాద కమ్యూనిస్టు లందరి లక్ష్యం ఒక్కటే. అది తనకు తెలుసునని, అందువల్ల తాను చాలా జాగ్రత్తగా వున్నానని హోం మంత్రి శ్రీ నందా స్పష్టం చేశారు. ఆయన చేతిలో ఇప్పటికే అత్యవసర అధికారా లున్నాయి. అవసరం వస్తే, వాటిని సరిహద్దులో వుపయోగించడానికి ఆయన వెనుదీయడు.

అయితే, ఇది చాలుతుందా? అతివాద కమ్యూనిస్టులు త్వరపడి బయటపడ్డారు. మరి, నక్సల్‌బారీ సంఘటనల నుంచి ఇక గుణపాఠం నేర్చుకోవలసింది కేంద్రమే.

ప్రాంత ప్రాంతాలలోని మన జానపద గాథలు

త్రులతో కథత్వం, జాతితో కథ ప్రారంభమైన వేమో! తన్నుకడకు ఏ చెట్టు కొమ్మకో కట్టిన తీగ ఉయ్యాలలో పెట్టి, దాన్ని ఊపుతూ, ఆ ఊపుతలో పుట్టించిన ఏదో కవితిక ప్రేరణగా "ఉయ్యాలా! జంపాలా!" అంటూ ఆత్మసంతర్పంగా పాడిన పాట రూపంలోనే కవిత పుట్టిందేమో!

నిద్రపోకుండా మారాము చేస్తున్న మనుమడి, లేదా, మనుమరలని, మాటలతో మరపించి నిద్రపుచ్చాలనుకున్న తాత "అనగ అనగ ఒక కాకి, దాకి..." అంటూ పిడికథను అల్లడంతో కథా సాహిత్యం ప్రారంభమైనదేమో!

ఏమైనా జానపద గేయాలలో, జానపద గాథలలో పణ్డితంకాని సౌందర్యం వుంటుంది. కలగలుపులు లేని మాధుర్యం వుంటుంది! కల్మష మెరుగని హృదయస్పందన వుంటుంది. వాటి పవిత్రత్వం కొత్త చిగుళ్ళలోని పచ్చదనం! వాటి పెవ్వతనం తరి పనులలోని పెవ్వతనం! వాటి తడబాటు పసిపాప తప్పటడుగులలోని తడబాటు. వాటిలో సాహిత్యపు కిలువలను చూడలేనివానికి సాహిత్య స్వరూపం తెలియదు.

గ్రంథస్థం కాకుండా మనకు భాష భావలో, ప్రాంత ప్రాంతంలో వేలసంఖ్యలో పిట్టకథలు, ఇతర జానపద గాథలు వున్నాయి. ఇటీవలనే మనదేశంలో ప్రారంభమైన పారిశ్రామికవిప్లవం ఒక వరమితికి వచ్చినంతనే మన నంపు జీవితం. దానితోపాటు సాంఘికాచారాలు మారిపోతాయి. అప్పుడు జనజాన పదగాథలు ఇతర జానపద సాహిత్యం మడుగునపడి పోవచ్చు! అమూల్యమైన ఒక వారసత్వంగా అది మనకు దుగలని ఎన్నో తరాలవచ్చు కూడా. అందువల్ల ఇప్పుడైనా ఈ సాహిత్యాన్ని పూర్తిగా సేకరించవలసి, దాన్ని శాశ్వతంగా పదిలపరచుకోవాలి.

ఇటి కృషి కొంతవరకు ప్రస్తుతం జరగుతున్నది. సాహిత్యకారుడైన ఒక ముల్కరాజ్ ఆనంద్‌వలె, పారిశ్రామిక ప్రముఖుడైన ఒక ఎల్. ఎన్. బిర్లా లాంటి కృషికి భాగస్వాములు కావడం ఒక శుభసూచకం.

అమ్మ చెప్పగా, అత్తయ్యలు చెప్పగా చిన్నతనంలో తాను విన్న పన్నెండు కథలను వాటిసహజ సౌందర్యాన్ని చెడనీయకుండా శ్రీ ముల్కరాజ్ ఆనంద్ గ్రంథస్థం చేశారు. ఈ గ్రంథాన్ని ఆయన తన కుమార్తెకు అంకితం చేయడాన్నిబట్టి, ఎట్టి చదువరిని దృష్టిలో పెట్టుకుని ఆయన తన రచనను చేశారో ఊహించుకోవచ్చు. ఇట్టి సంపుటిని మరొకదాన్ని కూడా సిద్ధం చేసిన డాక్టర్ ఆనంద్ తన వాగ్దానం ప్రకారం మరి పెక్కింటిని కూడా లోకానికి అందించడానికి ప్రయత్నించాలి.

శ్రీ బిర్లా సేకరించినట్టివి రాజస్థాన్‌లోని జానపద గాథలు. ఆయన తన పీఠికలో చెప్పినట్టు, ఈ కథలలో కథ ముఖ్యం కాని, నీతి ముఖ్యం కాదు. ఏదో ఒక నీతిని బోధించకపోయినా, మనస్సును అలరిస్తే, గుండెను కదిలిస్తే ఆ కథ మనం ప్రాణప్రదంగా పదిలపరచుకొనవలసిందే కాగలదు. డాక్టర్ ఆనంద్ సంపుటిలోని సాహిత్యపు సొబగులు తక్కువైనా, శ్రీ బిర్లా రచన సాపీగా నడిచింది. "చదువరిని ఏ మాత్రం అలరించినా, నా కృషి ఫలించినట్టే!": ఈ వాక్యంలో ఆయన తన పీఠికను ముగించారు. ఆయన కృషి ఫలించిన భావంతోనే ప్రతి చదువరి ఈ సంపుటి ఎత్తాన్ని ముగించగలరు.

Indian Fairy Tales retold by Mulk Raj Anand. Rs. 10/- Kutub-Popular, 35-C Tardeo Road. Bombay-34.
Popular Tales of Rajasthan by L. N. Birla. Rs. 2-50 Bharatiya Vidya Bhavan, Bombay-7.

శ్రీ సుందరలాల్ సహతా

దక్షిణ భారత ఫిలిం వాణిజ్య మండలి అధ్యక్షునిగా ఎన్నిక

మద్రాసు, జులై 18 — శ్రీ సుందరలాల్‌సహతా 1967-68 దక్షిణ భారత ఫిలిం వాణిజ్యమండలి అధ్యక్షునిగా కోఆప్ట్ చేసుకోబడ్డారు. ఇంతకు పూర్వం ఆయన ఈ మండలికి ఉపాధ్యక్షునిగాను, కోశాధికారిగాను వున్నారు.

శ్రీ సుందరలాల్ సహతా చిత్రనిర్మాత డిస్ట్రిబ్యూటర్, ప్రదర్శకుడు కూడా. దక్షిణ భాషలలో అయిన నిర్మించిన పెక్కు చిత్రాలు విజయవంతమైనాయి.

హైదరాబాద్‌లోని ప్రధాన థియేటర్లను అయిన లీజుకు తీసుకున్నారు. 1964 ఏప్రిల్‌లో జకార్తాలో జరిగిన ఆఫ్రో-ఆసియన్ చిత్రోత్సవంలో ఆయన భారతీయ ప్రతినిధిబృంద నాయకునిగా పాల్గొన్నారు. ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో ఆయన అనేకసార్లు జెయిలుకెళ్ళారు.

ఈ మండలికి 1967-68 సంవత్సరానికి ఉపాధ్యక్షులుగా శ్రీ వి. సి. సుబ్బరామన్, శ్రీ రాజగోపాలచెట్టియారులు కోఆప్ట్ చేసుకోబడ్డారు.

వార్తలలోనివ్యక్తి

కేరళ కమ్యూనిస్టు నాయకుడు

శ్రీ గోవిందన్ నాయర్

1960 లో కాబోలు, కృష్ణమేనన్ అమెరికాలో పర్యటిస్తున్నప్పుడు మాజీ ప్రెసిడెంట్ ట్రూమన్ ఆయనను "కిస్ హెల్ (దాదు)" అని సంబోధించినందుకు కొందరు విమర్శించారు.

కేరళ ప్రభుత్వం పారిశ్రామిక యజమానుల పట్ల కఠిన వైఖరిని అవలంబించలేకపోవడానికి కారణం దానిలోని ఇతర పార్టీ లేనని ఆరోపించిన అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సుందరయ్యను "కేరళ కృష్ణమేనన్"గా పేర్కొన్నకగన్న మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ గోవిందన్ నాయర్ సిరంగా విమర్శించిన మంత్రి వర్గాన్ని సమర్థించడానికి "హూ ఈజ్ దిస్ ఫెలో?" అని వ్రశ్నించాడు.

మేధావి కింద లెక్కకాకపోయినా, స్వకీయతకైకిచ్చిన ఎమ్. ఎన్."లో(ఆయనను కేరళలో అలాగే పిలుస్తారు) కమ్యూనిస్టు నాయకులలో సహజంగావుండే దానికంటె ఎక్కువ దుడుకు తనమేవుంది.

ప్రస్తుతం కేరళ మిశ్రమ మంత్రి వర్గంలో వ్యవసాయమంత్రిగా వుంటున్న శ్రీ నాయర్ మొదటినుంచీ పార్టీలో అతివాది. 1961 లో విజయవాడలో కమ్యూనిస్టుపార్టీ మహాసభ జరిగినప్పుడు కూడా ఈయన అతివాది. అయితే చైనా దురాక్రమణ సమయంలో అతివాదులు పార్టీలో గీకిపడిందనందున ఈయన మితవాద పార్టీలో వుండిపోయారని చెప్పబడినా, ఇందుకు మరొక కారణం కూడా వుంది.

నంబూద్రిపాద్‌కు, ఆయనకు మొదటి నుంచి పడదు, అయితే ఇద్దరు ఒకేపార్టీలో వుండడం కష్టం కాబట్టి చరొక పార్టీలోను వున్నారని మరొక కథనం.

శ్రీ నాయర్ 1910 డిసెంబర్‌లో అలెప్పీ టౌన్‌లోని పండలంలో ఒక మధ్య తరగతి కుటుంబంలో జన్మించాడు. బి. ఏ. వరకు చదివినతరువాత గాంధీజీ ఆయనను ఆకర్షించగా, ఆయన ఎకాయెకిని సేవాగ్రామ్‌లోని గాంధీజీ ఆశ్రమానికి వెళ్ళాడు. అయితే, ఆయన సేవాగ్రామ్ నుంచి కేరళకు తిరిగి వచ్చింది. గాంధేయవాదిగా కాదు. మార్క్సిస్టుగా!

కేరళకు తిరిగి వచ్చిన తరువాత ఆయన తిరువాన్కూర్ స్టేట్ కాంగ్రెస్‌లో చేరాడు. కొంతకాలం హరిజన సేవక సంఘంలో పని చేశాడు. స్టేట్ కాంగ్రెసులో వున్నా, ఆయన దానిలోని మితవాద నాయకులతో వివాదపడి, దానిలో "రాడికల్ గ్రూపు"ను ఏర్పాటు చేశాడు. అనంతరం ఆయన జైలుకు వెళ్ళాడు.

ఎమ్.ఎన్‌తోసహా ఈ రాడికల్ గ్రూపును చెందిన చాలా మంది కేరళ కమ్యూనిస్టు పార్టీలో చేరారు.

కేరళలో శ్రీనాయర్ ప్రెసిడియమ్ నాయకుడుగా పేరుపొందాడు. ముఖ్యంగా నూటికి తొంభై మంది శ్రీ కార్మికులేవుండే టీపప్పు పరిశ్రమలలో ఆయన కార్మిక సంఘాలను నిర్మించి, నిర్వహించాడు సర్. సి.పి తిరువాన్కూర్ దివాన్‌గా వున్నప్పుడు శ్రీ నాయర్ అనేకసార్లు జెయిలుకెళ్ళాడు.

1948 లో రణదివే "సాహసిక విధానం" అనుసరించిన సందర్భంలో శ్రీ నాయర్ జైలుకు వెళ్ళాడు. 1952 ఎన్నికలలో అ

వియత్నాంలో యుద్ధ ఖైదీల మార్పిడి

—హనోయ్‌కు వాషింగ్టన్ సూచన

వాషింగ్టన్ జులై 18— యుద్ధ ఖైదీల మార్పిడికి అంగీకరించవలసిందిగా ఉత్తర వియత్నాంకు, దక్షిణ వియత్నాం జాతీయ విమోచన సమాఖ్యకు నిన్న వైట్ హౌస్ అధికారి పూర్వకంగా విజ్ఞప్తి చేసింది.

ప్రధాని కుమారుని పేరుతో పలాయన ప్రయత్నం

కొంతాకుజ్ విమానాశ్రయంలో ఒక యువకుని అరెస్టు

కొలంబో, జులై 17 లండన్‌కు బయలుదేరవలసిన ఎయిర్ ఇండియా విమానంలో ఇండియా నుంచి పారిపోవాలనుకున్న ఒక 22 సంవత్సరాల యువకుణ్ణి నేటి ఉదయం కొంతాకుజ్ విమానాశ్రయంలో పోలీసులు అరెస్టు చేశారు.

ఈ యువకుడు తాను ప్రధాని మతి ఇందిరా గాంధి కుమారుడు రాజీవ్‌నని చెప్పుకున్నారు. ప్రస్తుతం ఇతడు కొలంబోలోనే వైదికార్థే పోలీస్ నిర్బంధంలో వున్నాడు.

ఈ అరెస్టు చేయబడిన యువకుని పేరు వదు మారి ఆనంద్ రాజీకుమార్ అని తెలుస్తున్నది.

రాజ్‌కుమార్ కాబిన్ వద్ద ఉపయోగించిన సరిహద్దులను తనంతటనే తీసుకొని తినడం కాకుండా మూసివేసి మాగాడు ఇదేమిటని అడుగగా అయన తాను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కుమారుడు రాజీవ్ నని చాలా దర్పంగా చెప్పుకున్నాడు. అప్పుడు కాబిన్ మార్షల్ వైదికారికి అనుమానంవేసి విమానాశ్రయం లోని భద్రత అధికారులను పిలిపించాడు వారు అతన్ని విమానం నుంచి దింపి కస్టడీలోకి తీసుకున్నారు.

తరువాత అనేక ప్రశ్నలు వేసిన అనంతరం అతడు తన పేరు వదు కుమారి ఆనంద్ కుమార్ అని చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ యువకుని దుస్తులు మురికిగా ఉన్నట్లు చెప్పారు. అయితే ఇంగ్లీషు మాత్రం ధారాళంగా మాట్లాడుకున్నాడని పోలీసులు చెప్పారు ఈ వ్యక్తి పూర్వాపరాలను తెలుసుకోవటానికి పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

నాగభూమి సమస్య

శాంతియుతంగా పరిష్కరించాలన శ్రీ చవాన్ వివరణ

న్యూఢిల్లీ జులై 17— రెండు గుర్తు పోలీసాయుధ దళాలు జరుపుతున్నప్పటికి నాగసమస్య పరిష్కారానికి శాంతియుత పద్ధతులను అవలంబించాలనే వైఖరిపై నేడు లోకసభలో కేంద్రహోంమంత్రి శ్రీ చవాన్, పెక్కుమంది సభ్యులమధ్య ఏకాభిప్రాయం ఏర్పడినది.

ఇటీవల మణిపూర్ ప్రాంతంలో 24 మంది పోటీసులు మరణించిన సంఘటనపై శ్రీ హోమ్ దాస్ ప్రతిపాదించి, దాయిదా తీర్మానం పై రెండున్నర గంటలపాటు జరగిన తరువాత తీర్మానం మూజువాణి ఓటుతో నిగిపోయింది.

కృష్ణానదిజలాల వివాదం త్వరలో మైసూరు వైఖరి

రెండుమూడు రోజులలో నిర్ణయం చదవనున్నట్టు వీరేంద్రపాటిల్ వెల్లడి

బెంగుళూరు, జులై 18— కృష్ణా గోదావరి నదీజలాల వివాదానికి సంబంధించి వచ్చే రెండు మూడు రోజులలో మైసూరు ప్రభుత్వం ఒక గట్టి నిర్ణయానికి రానుందని తెలుస్తున్నది

మైసూరు పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ నేడు శాసనసభలో ఒక ప్రకటన చేస్తూ తాగడ్డు నాగరి సంబంధించి కృష్ణా జలాలను ఆంధ్ర ప్రభుత్వం చేపట్ట కుండా చేయడానికి సంబంధించిన తీర్పుకొనవలసిన అర్థంపై మైసూరు ప్రభుత్వం వివరిస్తున్నట్టు చెప్పారు ప్రభుత్వపరంగా న్యాయ సలహా తీసుకుంటున్నట్టు అయన అన్నారు.

తాగడ్డునదిపై రెండవ దశ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించలేదని ఈ మేరకు కేంద్రానికి ఒక అభిప్రాయం కూడా తెలియజేయబడిందని అయనఅన్నారు

రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని అయన అన్నారు.

కృష్ణా తీరం ప్రాంతంలో విద్యుత్తుకి అభివృద్ధికి సంబంధించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ పాటిల్ — వివరాలను వెల్లడి చేశారు

(కొరిపార్టు 4 వ పేజీలో)

అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ సమస్య

కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసిస్తూ ఆంధ్ర శాసనసభ్యుల ప్రకటన

హైదరాబాద్, జులై 17 — దక్షిణ ప్రదేశాలకు రెండవ స్టీల్ ఫ్యాక్టరీ గరిష్ఠపరిమాణానికి తుదిరూపం ఏర్పడలేనందు వలన అయిదవ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు విశాఖపట్నాన్ని పేర్కొనడానికి నిరాకరించే కేంద్రప్రభుత్వం వైఖరిని నిందిస్తూ 12 మంది ఆంధ్ర శాసనసభ్యులు, ఒక ప్లానింగ్ బోర్డు సభ్యుడు, ఒక కార్మిక నాయకుడు నేడు ఒక సంయుక్త ప్రకటన చేశారు

గత సంవత్సరం జరిగిన ఉక్కుఫ్యాక్టరీ ఉద్యమంలో పాల్గొన్నవారిపై పెట్టిన కేసులను తక్షణమే విరమించడంకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కూడా వీరు కోరారు.

శ్రీయుతులు బి.వి.పి.నాథం, టి.నాగిరెడ్డి, మాదిగపాటి, జి.లింగన్న, మహాదేవ్‌సింగ్, వాసిలాల గోపాలకృష్ణయ్య, శ్రీమతి ఉషాదేవి, ప్రభృతులు దీనిపై సంతకాలు చేశారు.

యు.పి. కాంగ్రెసు ఎల్.ఎల్.ఎ రాజీనామా

లక్నో, జులై 17— కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ రామ్‌కుందేలీసింగ్ కాంగ్రెసు రాజీనామాయిచ్చి, జనకాంగ్రెసులో చేరారు.

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో నేడు స్పీకర్ ఈ విషయం ప్రకటించారు.

అణ్వస్త్ర రహిత రాజ్యాల రక్షణ విషయమై హామీలు

భారత వైఖరిపై లోకసభలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, జులై 17—

అణ్వాయుధ రహిత దేశాలపై అణ్వాయుధ దాడి జరిగే సందర్భంలో వారికి (అణ్వాయుధాలు లేని దేశాలకు) ఇతర అణ్వాయుధ దేశాలనుంచి రక్షణ లభించగలదని "వివిధ శిబిరాలు"కు చెందిన అణ్వాయుధాలున్న దేశాలు సాధ్యమైనంత ఎక్కువ సంఖ్యలో హామీ ఇవ్వాలని ఇండియా అభిలషిస్తున్నట్టు ప్రధాని ఇందిరా గాంధి నేడు లోకసభలో చెప్పారు.

అణ్వాయుధవ్యాప్తి నిరోధక ఒప్పందం పట్ల ఇండియా వైఖరిని వివరిస్తూ శ్రీమతి గాంధి అణ్వస్త్రాల దాడినుంచి రక్షణ సమర్థంగా జరగాలనేది రక్షిత రాజ్యాల మీదనే ఆధారపడివుందని ఆ హామీనిచ్చే దేశం జాతీయ, మానవ జీవనపు భద్రతపై ఆధారపడివుంటుందని అన్నారు.

పరిశీలక వ్యవహారాల మంత్రిత్వశాఖ ఎదుట లపై జరిగిన చర్చ సందర్భంలో అమెరికా ఆక్రమణ చేయకుండా ఈ పరంగా చెప్పారు.

అణ్వాయుధ దేశాలనుంచి హామీ పొందడానికి కృషిచేయవలసిందిగా శ్రీ మహావీర త్యాగి అడిగిన ప్రశ్నకు అటూ ఇటూ పొరబడకూడదని, శ్రీ ఎలికె. యూ వివిధ ప్రాంతాలకు వెళ్ళారని చెప్పారు.

అంతకుముందు ప్రెసిడెంట్ జాన్సన్ ఒక ప్రకటన చేశారు కాని అది ఏకపక్షమైనదని ప్రతిపక్ష సభ్యులు తీవ్ర విమర్శలతో పాటు అన్నారు.

ముందు పొరపడకుండవలసింది ప్రస్తుతం ఇండియా దేనిని ఆశించడంలేదని శ్రీమతి గాంధి అన్నారు

ఇండియా తన పరిస్థితిని వివరంగా తెలియజేసింది. అణ్వాయుధాలు లేని దేశాలు ప్రాథమిక దృష్టిగా అణ్వాయుధాల దాడి నుంచి రక్షణ పొందాలి అని ఆమె అన్నారు.

వివాదాలు ప్రయోగించడం ఒట్టి నిరర్థకమనే ఒప్పందంలేనే అణ్వాయుధాలు లేని దేశాలపై అణ్వస్త్రాలు ప్రయోగించడం జరగదని నిషేధించాలని ఆమె అన్నారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధ ఒప్పందం సంపూర్ణ నిరాయుధీకరణకు మార్గదర్శకం కావాలని శ్రీమతి గాంధి వివరించారు.

ఇటీవల కొన్ని సరిహద్దు ప్రాంతాలలో జరిగిన సర్దుబాటును ప్రస్తావించి, ఆమె ఇండియాకు తటస్థ ప్రవర్తనమన్నదే అభిప్రాయంతో జరిగిన పోరాటం కాదని అన్నారు. 1962 నుంచి అక్కడ శత్రుత్వాలు ఉనికిలో ఉన్నాయని ఆమె చెప్పారు.

దేశంలో సమైక్యంకోసం విజ్ఞప్తిచేస్తూ మతపరంగా సమైక్యభావంతో వ్యవహరించవలసిందిగా ప్రజలకు ఆమె పిలుపునిస్తూ ఎవరికి ఎవరు ఎక్కడ ఎలా ఆరాధించినా ఎక్కడ నుంచి వచ్చి ప్రమాదాలను ఎదుర్కొనగలదని ఉపన్యసించారు.

పెడ్యూల్డ్ తెగల పురోభివృద్ధికి విస్తృత స్థాయిలో ప్రభుత్వం చర్యలు

సహకార ఆర్థికాభివృద్ధిసంస్థ కార్యకలాపాలు కొత్తప్రాంతాలకు విస్తరింపచేసే యోచన

సాంఘిక సంక్షేమ శాఖ పద్దులను ప్రతిపాదిస్తూ శాసనసభలో మంత్రి అరిగె రామస్వామి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, జులై 18—

పెడ్యూల్డ్ తెగల సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ కార్యకలాపాలను మరింత విస్తృతపరిచి, రాష్ట్రంలోని పెడ్యూల్డ్ ప్రాంతాలని ఎంటికి విస్తరింపజేయాలనే ప్రతిపాదన వున్నట్టు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అరిగె రామస్వామి నేడు శాసనసభలో వెల్లడించారు.

పెడ్యూల్డ్ తెగలు, కులాలు, వెనుకబడిన తరగతుల వారి సంక్షేమానికి 482 లక్షల రూపాయలకు పద్దులను ప్రతిపాదిస్తూ మంత్రి ఏకెస్సీ ప్రాంతాలలో నివసించే తెగల ఆర్థిక సంక్షేమాన్ని ఈ సంస్థ బాగా దోహదపడుతున్నట్టు వివరించారు.

ఈ సంస్థ ప్రయత్నం శ్రీకాకుళం, కొత్తగూడెం, దుమ్ముగూడెం, పశ్చిమ గోదావరి, ఖమ్మం, వరంగల్లు, ఆదిలాబాద్ జిల్లాలలో పెడ్యూల్డ్ ప్రాంతాలలో తన కార్యకలాపాలు కొనసాగిస్తున్నది దీని కార్యకలాపాలను మహబూబ్‌నగర్ జిల్లాకు విస్తరించవలసే విషయం పరిశీలనలో వున్నది

రాష్ట్ర స్థాయి పరీక్షలకు జరిగే పోటీ పరీక్షలకు హాజరయ్యే పెడ్యూల్డ్‌కులాలు, తెగల అభ్యర్థులకు, ఆ పరీక్షలకు ముందు శిక్షణనిచ్చే కేంద్రాన్ని రెండు లక్షల రూపాయలతో ఈ సంవత్సరం నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలియజేశారు

ఒక లక్ష రూపాయల ఖర్చుతో ఖమ్మంలో "స్పీడర్ కంపోజిట్" నెలకొల్పాలనే ప్రతిపాదన కూడా వున్నట్టు అయన చెప్పారు.

సాంఘికాభివృద్ధి సంస్థలకు పద్దులు

సాంఘికాభివృద్ధి సంస్థకు కూడా 66 లక్షల రూపాయల పద్దులను మంత్రి ప్రవేశపెట్టారు. దీనిలో 30 లక్షల రూపాయలు గిరిజన సంస్థకు ప్రత్యేకిస్తారు.

747 పేద రూపాయల వరకు ఆదాయం గల కుటుంబాలు సురక్షితంగా వుండడానికి అందని అవకాశం కల్పించడానికి ప్రత్యేకిస్తారు.

రాష్ట్ర సాంఘిక, స్థానిక సంస్థలపై వరి కొనసాగిస్తున్నవారిపై సంస్థ దాడులలో పరిధి పెంచడానికి ప్రభుత్వం గ్రామాలయం నుంచి మెకంజీ, బ్రాన్ తెలుగు గ్రామ ప్రభుత్వం పైకి పోలీసు కాపలాను పంపాలని కూడా ప్రభుత్వం యోచిస్తున్నట్టు మంత్రి చెప్పారు.

తన అధీనంలోగల శ్రీ సంక్షేమం, వెనుకబడిన తరగతుల కార్యకలాపాల గురించి మంత్రి సవివరంగా తెలియజేశారు.

సభ్యుల సమర్థన

సంబంధిత పద్దులను శ్రీ కటారి మునుస్వామి తరుపున ప్రారంభిస్తూ, హరిజన సంక్షేమానికి 41 మంది హరిజన సభ్యులు సమైక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

హరిజన సంక్షేమానికి జరుపుతున్న సౌమ్యంతా కొందరు స్వార్థపరులు జేబులు లోకి పోతున్నదని శ్రీ మునుస్వామి పేర్కొన్నారు.

ప్రభుత్వం కేవలం నోటిమాటలతో హరిజనులపట్ల సానుభూతి చూపుతున్నదని, హరిజన సంక్షేమం విధానమేగాని కార్యక్రమం కాదని శ్రీ మునుస్వామి విమర్శించారు.

హైదరాబాద్—ఒంగోలు రైలుమార్గం నిర్మాణం

ప్రతిపాదన విరమణ

—అసెంబ్లీలో మంత్రి వెల్లడి

హైదరాబాద్, జులై 17 —

నిధుల కొరత దృష్ట్యా నాగార్జునసాగర్ మీదుగా వేయాలని తలపెట్టిన ఒంగోలు-హైదరాబాద్ రైలుమార్గాన్ని చేపట్టడాలమని కేంద్రం తెలియజేసినట్టు కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జె.వి. నరసింగరావు నేడు శాసనసభలో వెల్లడించారు.

అమరావతి వలస నుంచి శ్రీకాకుళానికి, శ్రీకాకుళంరోడ్డు నుంచి వంతెన వరకు రైలుమార్గం ఏర్పరచాలని కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖకు సూచించాలనే ప్రతిపాదన ఏదీ లేదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ పోకూరు గున్నయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం నివేదిక పంపిన అనేకం రైలు మార్గాల నిర్మాణాన్ని నిధుల కొరత కారణంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టలేదని ఆయన వివరించారు.

రాష్ట్రంలో రోడ్డు రవాణా కార్పొరేషన్ సాధించిన పురోగతి

1965-66 సంవత్సరంలో గణనీయంగా వున్నట్టు నివేదికలో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జులై 18— స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ 1965-66 వ సంవత్సరం కాలంలో గణనీయమైన అభివృద్ధిని సాధించినట్టు కార్పొరేషన్ వార్షిక నివేదికలో పేర్కొనబడినది.

ఈ నివేదిక ప్రతిని నేడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి సమర్పించారు.

1965-66 సంవత్సర కాలంలో ఆర్.టి.సి. ఆదాయం రు. 1269.13 లక్షలు కాగా, వ్యయం రు. 1233.20 లక్షలని ఆ నివేదికలో తెలుపుతున్నది.

అంతకు క్రితం సంవత్సరంలో ఆర్.టి.సి. ఆదాయం, వ్యయాలకు తేడా రు. 181.28 లక్షలుండగా, ఈసంవత్సరం రు. 2 0.93 లక్షల మేరకు వున్నది.

వ్యవసాయ ఆదాయం పన్ను రద్దుచేస్తూ సవరించే బిల్లును పెద్దల సభకు పంపడానికి నిర్ణయించినట్టు శాసనసభకు తెలియజేశారు.

ఆలిండియా రేడియోను కార్పొరేషన్‌గా మార్చుచేసే సమస్య

ప్రభుత్వం రెండు నెలలలోగా నిర్ణయం గైకొనగలదని మంత్రి శ్రీ షా వెల్లడి

న్యూఢిల్లీ జులై 17— ఆలిండియా రేడియోను ఒక కార్పొరేషనుగా మార్చుచేయాలని కాంట్రాక్టుమిటీ చేసిన సిఫారసుపై ప్రభుత్వం రెండు నెలలలో ఒక నిర్ణయం గైకొనగలదని కేంద్ర రేడియో సమాచార మంత్రి శ్రీ కె.కె. షా నేడు లోకసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

కొలంబో కె.పి. సింగ్‌దేవ్ అడిగిన ప్రశ్నకు సమాచార మంత్రి శ్రీమతి నందినీ సతపతి సమాధానమిస్తూ, ఈ విషయంలో నిర్ణయం గైకొనడానికి కొన్నాళ్ళు జరగడానికి పెడ్డుకాలడాన్నట్టు తెలియజేశారు.

బీహార్ అసెంబ్లీ నుంచి కమ్యూనిస్టులవాకౌట్

పాట్నా, జులై 18— బీహార్ శాసన సభనుంచి నేడు కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఏడుగురు సభ్యులు వాకౌట్ చేశారు.

వారు వాకౌట్ చేస్తున్నప్పుడు కాంగ్రెసు ప్రతిపక్ష సభ్యులు హర్షధ్వానాలు చేశారు అయితే కమ్యూనిస్టు మంత్రి శ్రీ చంద్రశేఖరసింగ్ మాత్రం వాకౌట్‌లో పాల్గొనకుండా మంత్రివర్గం నిర్ణయంపట్ల సంతోషం తమ ప్రకటించవలసివచ్చింది

పంజాబ్, యు.పి, హరియానాలలో చక్కెర ఫ్యాక్టరీలు

మూతపడే ప్రమాదం వున్నదట

న్యూఢిల్లీ, జులై 17 — వచ్చే సీజన్‌లో పంజాబ్, హరియానా, ఉత్తర ప్రదేశ్‌లలోని పంచదార ఫ్యాక్టరీలు పనిచేయక పోవచ్చు.

ఫ్యాక్టరీ ప్రాంతంలో చెరకు పండించే రైతాంగ విస్తీర్ణం పడిపోవడం ఇందుకు కారణమని అంటున్నారు. పండిపారి, పెట్టుబడి వ్యాపారస్తులు చెరకు ధరను పెంచడంతో చెరకు హెక్టుగా అందుకు నిరాకరించే అవకాశం వున్నది.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తగిన చర్యలు గైకొనకపోయిన పక్షంలో ఫ్యాక్టరీలను మూసివేయవలసివచ్చునని ఫ్యాక్టరీల ప్రతినిధులు హెచ్చరించారు.

అమెరికాలో రైలు సిబ్బంది సమ్మె

షికాగో, జులై 17— అమెరికాలో రైలు సిబ్బంది నేడు అర్ధరాత్రి సమ్మెకు దిగనున్నారు. ఇప్పటికే రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. ఏడు లక్షల మంది వారలు ఎక్కడకు వెళ్ళకుండాఉండిపోయారు ఆహారధాన్యాలు ఇతర సరుకుల రవాణాకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్తుకు వెళ్ళవలసిన అయిదు సరఫరాలు అవస్థపడుతున్నాయి.

కోర్టుగదిలో దొంగతనం

బెంగుళూరు, జులై 17— బెలాం జిల్లా స్పెంటు జరిగిన పనిచేయని పనిచేసి కోర్టుగదిలో వుంచిన 46 బ్రాందీసీసాలను అపహరించడం జరిగినది.

ఈ విషయం నేడు మైసూరు హోమ్ మంత్రి శ్రీ ఎం. వి. రామారావు అసెంబ్లీలో వెల్లడించారు.

రాష్ట్రపతి ఎన్నికపై సుప్రీంకోర్టులో పిటిషన్

శ్రీ కృష్ణకుమార్ ఛటర్జీచే దాఖలు

న్యూఢిల్లీ, జులై 18—రాష్ట్రపతి పదవికి డాక్టర్ జాకిర్ హుసేన్ ఎన్నికను మరొక అభ్యర్థి సవాల్ చేశారు.

శ్రీ కృష్ణకుమార్ ఛటర్జీ నిన్న సుప్రీం కోర్టులో ఎన్నికల పిటిషనును దాఖలు చేశారు. తాను పిలుచుకున్న పార్లమెంటరీ నియోజకవర్గం ఏ రాష్ట్రానికి చెందినది మిగిలిన అభ్యర్థులు నిబంధనల ననుసరించి నామినేషన్ పత్రాలలో పేర్కొనలేదని, అందుచేతనే రాష్ట్రపతి పదవికి తాను ఎన్నికయినట్టు ప్రకటించాలని శ్రీ కృష్ణకుమార్ ఛటర్జీ కోరారు.

ఇందుకు పూర్వం శ్రీ బాబూరావు పటేల్ (ఎం. పి.) మరొక ఎన్నికయిన మంది పార్టీ మెంటు పత్యుడు రాష్ట్రపతి ఎన్నికను రద్దు చేయాలనికోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై వచ్చేనెల 16 వ తేదీన విచారణ ప్రారంభమవుతుంది.

నక్సల్‌బారీలో 400 మంది అరెస్టు

పరిస్థితి మెరుగుపడుతున్నట్టు ముఖ్యమంత్రి వివరణ

కలకత్తా, జులై 17— నక్సల్‌బారీలో పరిస్థితి మెరుగుపడుతున్నట్టు "కన్పిస్తున్నదని" పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీ నేడు అన్నారు.

తిరిగి ఆర్డర్లు జరపవచ్చునని, అయితే పెద్ద ఎత్తున పరిహారణ జరిగే అవకాశం లేదని ఆయన అన్నారు. జరిగిన సంఘటనలు ప్రాంతంలో పోలీసుదళాలు పుంజుకుంటే అతివాద నాయకులు రహస్య స్థావరాలలో తలదాచుకోవలసివస్తుందని అయనవెల్లడించాడు.

అతివాదులు తుపాకి కాల్పులు జరిపి నప్పటికి పోలీసులు ఉద్రేకి ప్రదర్శించి, దుడు కాల్పులు జరపలేదని అయన అన్నారు.

నక్సల్‌బారి ప్రాంతంలో ఇంతవరకు నాలుగు వందల మందిని అరెస్టు చేశారు.

నక్సలీ బారి తీవ్రవాదులు త్వరలో లొంగిపోయేసూచన

నక్సల్‌బారి, జులై 17— వచ్చే కొద్ది రోజులలో నక్సల్‌బారీలోని తీవ్రవాదనాయకులైన కనూ సన్యాల్, ఇతర అగ్రనాయకులు పోలీసులకు లొంగిపోయే సూచనలు కన్పిస్తున్నాయి

తమ రాజకీయ భవిష్యత్తును రక్షించుకోవేందుకు లొంగిపోవలసినదిగా తీవ్రవాదుల సంఘం వారికి సూచించినట్టు తెలుస్తున్నది.

నేపాల్‌లో నక్సల్‌బారి విద్రోహులచే కరపత్రాల పంపిణీ

కట్మండూ, జులై 17— "వారంరోజుల ముక్తి ఉద్యమం ప్రజలనగా ఏర్పాటుకావాలి, అణగారిన భారతీయ ప్రజలు దీక్ష వహించాలి" అని రెచ్చగొట్టే హిందీ కరపత్రాలు కొద్దిరోజులుగా ఇక్కడ ప్రచారంలో వున్నాయి.

నక్సల్‌బారిలో విద్రోహులు పీకింగ్ రేడియో ప్రచారం చేసే వినాదాలను పోలి ఈ వివాదాన్నున్నవి.

ఈ కరపత్రాలపై ప్రింటర్ పేరు లేదు అయితే కొద్దిరోజులుగా ఇక్కడ భారత ఇండియా నుంచి వచ్చిన అతివాదులు వీటిని ఎందిపెట్టి వుంటారని భావిస్తున్నారు.

సంస్థానాధిపతుల భరణాల సమస్యపై సుఖాడియా వివరణ

అసెంబ్లీనుంచి ఎస్.ఎస్.పి., కమ్యూనిస్టు సభ్యుల వాకౌట్

జయపూర్, జులై 17— ప్రివిపర్సుల (మాజీ సంస్థానాధీశుల భరణాల) రద్దుకు సంబంధించి ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా మాటం వహించడానికి నిరసనగా రాజస్థాన్ అసెంబ్లీ నుంచి సంయుక్త సోషలిస్టుపార్టీ, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సభ్యులు నేడు వాకౌట్ చేశారు.

ప్రారంభంలో శ్రీ సుఖాడియా మాట్లాడుతూ ప్రివిపర్సుల రద్దుకు సంబంధించి తానెటువంటి ప్రకటన చేయలేదు. కమ్యూనిస్టు, ఎస్.ఎస్.పి. పక్షాల సూచించినట్టు మధ్యవర్తిత్వ, గుజరాత్, రాజస్థాన్ ముఖ్యమంత్రుల సమావేశం జరగలేదని చెప్పారు.

ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, ప్రస్తుతం ఈ విషయాన్ని గురించి తానేమీ చెప్పదలచలేదని అయన అన్నారు. ఈ సమస్యపై ఎస్.ఎస్.పి. ఒక తీర్మానాన్ని ఆమోదించిందని అయన అన్నారు. ప్రభుత్వం ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో ఎప్పుడూ ఏకీభవిస్తూనే అయన అన్నారు.

ఆగస్టులో శ్రీ మురార్జీ జపాన్ పర్యటన

టోక్యో, జులై 17 — భారత ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ ఆగస్టులో జపాన్‌లో అధికార రీత్యా పర్యటించవలసిన నే దీక్కడ తెలియవచ్చింది.

ఆగస్టు 15 వ తేదీనుంచి వారంరోజుల పాటు శ్రీ దేశాయ్ ప్రభుత్వం అతిథిగా ఇక్కడ పర్యటించవలసిన విదేశాంగశాఖ వర్గాలవారు ఈ విషయం చెప్పినట్టు జపాన్ జాతీయ వార్తా సంస్థ క్యోడో తెలియజేసింది.

శ్రీ దేశాయ్ జపాన్ ప్రధానితో, విదేశాంగ మంత్రితో కలుసుకోవటమేగాక కూడా క్యోడో వివరించింది

బొంగాయిలో బస్సులపై ప్రదర్శకులచే రాళ్ళ వర్షం

బొంబాయి, జులై 17— నగరంలోని ఉత్తరపు ప్రాంతంలో దాగా దర్జాగా పుండా ప్లోరా పాంటిన్ జంక్షన్ వద్ద కారి దారిని పోతున్న బస్సులపై రాళ్ళు దువడం జరిగింది పరిశీలనగా కొన్ని బస్సులకు, మరి కొన్ని ప్రయివేటు కార్లకు కిటికీలకు వున్న అద్దాలు పగిలి పోయాయి.

ప్రభుత్వం డాక్టర్లచే ప్రయివేటు ప్రాక్టీసు

నిషేధించేందుకు యోచిస్తున్నట్టు శాసనసభలో మంత్రి నరసింహారావు వివరణ

ఆరోగ్య, వైద్యశాఖ పద్దులకు అసెంబ్లీ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) హైదరాబాద్, జులై 17 —

ప్రభుత్వం డాక్టర్లు ప్రయివేటు ప్రాక్టీసు చేయడాన్ని నిషేధించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నట్టు ఆరోగ్యశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, నేటి సాయంత్రం శాసనసభలో తెలియజేశారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతోనూ, అన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు భవిష్యత్తులో సెంట్రల్ స్టోర్స్ శాఖ నుంచి మందుల సరఫరా జరుగుతుంది.

నేటి సాయంత్రం అసెంబ్లీలో ఆరోగ్య, వైద్యశాఖల పద్దులపై చర్చకు సమాధానమిస్తూ మంత్రి ఈ విషయం ప్రకటించారు.

పంచాయతీలు, ఆరోగ్యశాఖల మధ్య సమన్వయసాధన పరిధిలోగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు మందులు కొనుగోలు కోసం ఆర్థాన్ని విడాలిందడానికి కేటాయింపులు పద్దులు చేయడం జరుగుతుందని అయన చెప్పారు.

ప్రభుత్వం ఆసుపత్రులలో కొనుగోలు చేయవలసిన ప్రాణావసరమైన మందులను సిఫారసుచేయడానికి ఒక నిపుణులసంఘాన్ని ఏర్పాటు చేసినట్టు మంత్రి చెప్పారు.

ఈ సంఘం మార్చిలోగా ఖాళీలలో లేని ప్రత్యేక మందులను డాక్టర్లు ఎన్నిక చేయవచ్చునని కూడా అయన వివరించారు.

ప్రభుత్వం ఆసుపత్రులలో విద్యేతరులు అక్రమాలను పరిశీలించడానికి మరొక విభాగం సంఘాన్ని ఏర్పాటుచేయనున్నట్టు అయన చెప్పారు.

ఆసుపత్రులలో ఆహారం కొరత వున్నదనే విషయాన్ని మంత్రి ఖండించారు.

ప్రయివేటు ప్రాక్టీసు

ప్రయివేటు ప్రాక్టీసు విషయాన్ని ప్రస్తావించి, మంత్రి ఒక కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్టు తెలియచేశారు ఈ విధానం క్రింద సివిల్ సర్జన్స్ కన్నులేనన్ పని మాత్రం చేయవచ్చు అంతేగాని రోగుల చికిత్సచేసే పని చేయకూడదు.

పబ్లిక్‌కోసం రిజిస్టర్ మెడికల్ ప్రాక్టిషనర్స్ వారి వద్దకు వచ్చే కేసుల ఎక్కువగా సివిల్ సర్జన్స్ రిజిస్టర్ చేయవలసి వుంటుంది.

ఈ విధానంవల్ల అనేక అనీతి కార్యకలాపాలు కట్టడిచేయబడతాయని మంత్రి చెప్పారు.

ఆరోగ్య, వైద్యశాఖల విలీనం

ఆరోగ్య, వైద్యశాఖల విలీనంవల్ల సిబ్బందిని సక్రమంగా వినియోగించుకుని, ఎక్కువపని శాఖనుంచి తక్కువపని శాఖకు మార్చుకొనే అవకాశాలు వుంటాయని శ్రీ నరసింహారావు అన్నారు.

జిల్లా ఆసుపత్రులనుంచి మందులు బైటకు వెళ్ళకుండా గట్టి పర్యవేక్షణ లేక పోవడంవలనే జరుగుతున్నదంటూ, ఇక ముందు కఠినమైన ఏర్పాటుచేయగలమని మంత్రి చెప్పారు.

మహబూబ్, కలాం మొదలైన అంటు వ్యాధులను గురించి ప్రస్తావించి ఇవి ఒక నిర్దిష్టమయం. అనంతరం ఒక్కొక్క ప్రాంతాలకు దక్కవలసి వస్తుంటాయని, అందువల్ల ఏదైనా ప్రాంతాలలో వ్యాధులు రాగలదని భావించినప్పుడు ముందుగానే వివారణ తర్వాత గైకొనే ఏర్పాటు జరుగుతున్నట్టు మంత్రి చెప్పారు.

ఆయుర్వేద పద్ధతులను అవలంబించడం వల్ల కూడా సంతాన నిరోధాన్ని అమలు జరుపవచ్చునని సభ్యులు చేసిన సూచనను ప్రస్తావించి, జాతీయ కుటుంబ నియంత్రణ కార్యక్రమం కొంచెం అమలుచేస్తే వైద్యులతో ఈ విషయం చర్చించామని, ప్రయోగాత్మకంగా ఈ పద్ధతిని పరిశీలించడం జరగగలదని అయన వివరించారు.

దేశీయ వైద్య పద్ధతులను గురించి సభ్యులు వ్యక్తపరచిన అభిప్రాయాలను ప్రస్తావించి ఒక సంవత్సరం గడువు లోపల ఈ పద్ధతిపై అధ్యయనకమైన నివేదిక సమర్పించగలనని అన్నారు.

పద్దులకు సభ ఆమోదం

మంత్రి సమాధానం అనంతరం, ఇంతకు ముందు ఆమోదించబడిన ఇతర శాఖల పద్దులవలెనే ఆరోగ్య, వైద్యశాఖల పద్దులను, ఓటింగుకు పెట్టినపుడు సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

కొత్త తీర్మానాలను ఓటుకు పెట్టినప్పుడు ప్రతిపక్షం ఒకటికూడా రికార్డు కోరలేదు

